18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 28 సెప్టెంబరు 2024 పేజీలు 8

# సీఎం చంద్రబాబుతో నరేంద్రవర్మ భేటీ

## సీఎం దృష్టికి నియోజకవర్గంలో పలు సమస్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సచివాలయంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ భేటీ అయ్యారు. బాపట్ల నియోజకవర్గం తరఫున వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గ ప్రజలు విరాళంగా ఇచ్చిన రూ.30,00,681లు సీఎంకు అందజేశారు. పర్యాటక రంగం కేంద్రంగా సూర్యలంక తీరం అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. బాపట్ల పట్టణ మంచినీటి చెరువు విస్తీర్ణం చేయడానికి తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా సీఎంను కోరారు.

# పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి

- 'పర్యాటకం-శాంతి' నినాదంతో వేడుకలు
- బాపట్ల బీచ్‌లో సమకూరనున్న అన్ని వనరులు
- తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలి
- ప్రపంచ పర్యాటక దినోత్సవంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ వెల్లడి



బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా మరింత అభివృద్ధి కానుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం కలెక్టరేట్లో శుక్రవారం జరిగింది. పర్యాటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. 2024లో 'పర్యాటకం-శాంతి' అనే నినాదంతో వేడుకలు జరుగుతాయన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర, విజన్ బాపట్ల నినాదంతో గ్రోత్ ఇంజన్ లా ముందుకు వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగానికి రూ.100 కోట్ల నిధులు రానున్నాయన్నారు. బీచ్‌ల వద్ద పర్యాటకులు నాలుగైదు రోజులపాటు ఉండేలా అన్ని వనరులు సమకూరుతాయని తెలిపారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణం, వసతి సౌకర్యాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన బీచ్ లు అభివృద్ధి కానున్నాయని వివరించారు. 76 కిలోమీటర్ల తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉండడం, పద్య శాసనం, మోటుపల్లి ఓడరేవు, బౌద్ధ స్తూపం, భావన్నారాయణ స్వామి దేవాలయాలు ప్రాచీన చరిత్రకు నిలువెత్తు నిదర్శనాలన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించనుందన్నారు. పర్యాటక దినోత్సవంలో భాగంగా బాపట్ల జిల్లాలోని బీచ్‌లన్ని తెరిచినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

మిగతా 3లో



- అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి
- డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

# రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, వ్యవసాయ దాని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వ్యవసాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, ఉద్యాన వన శాఖ, సెరి కల్చర్, మార్కెటింగ్ తదితర శాఖ అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్ర మాలు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను, సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాలను, పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాల న్నారు. పక్షం రోజులకొకసారి వ్యవసాయ, దాని అనుబంధ శాఖల పనితీరును సమీక్షించడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పంట నమోదు, ఈ కేవైసీ వంద శాతం జరిగేలా వ్యవసాయ శాఖ అధికారులు

మిగతా 3లో

# పెద్దల త్యాగాల స్ఫూర్తితో అభివృద్ధి చేద్దాం

- తెలుగువారిని గర్వంగా తలెత్తుకునేలా చేసిన ఎన్టీఆర్
- చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధి
- దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తా
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



కురిచేడు, మేజర్‌న్యూస్: ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కురిచేడు మండలం అలవలపాడు గ్రామంలో ఏర్పాటు ఎంతో గర్వంగా ఉందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ విగ్రహంతో పాటు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నా తండ్రి సమానులు రావి పెద్ద సుబ్బారావు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, అలవాలపాడు గ్రామ పార్టీ నాయకులు రావి ఆంజనేయులు,

మిగతా 3లో



నూతన బాపట్ల డివిజనల్ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పి.గ్లోరియా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

# పెండింగ్ కేసులపై దృష్టి పెట్టండి

**మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**జిల్లా నేర సమీక్షలో ఎస్పీ ఏఆర్ దామోదర్ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ, పోక్సో, రేప్, రోడ్డు ఆక్సిడెంట్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యూఎస్, ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్‌పై సమీక్షించారు. అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసులు,



మిగతా 3లో



## ప్రపంచ మానవాళికి మార్గదర్శి భగవద్గీత




భట్టిప్రోలు,మేజర్న్యూస్: తిరుమల-తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వచన భగవద్గీత పుస్తకాలను విద్యార్థినీ, విద్యార్థులకు అందజేసే కార్యక్రమాన్నిశుక్రవారం భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాప్రోగ్రాం ఆఫీసర్ ఇ అమ్మడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచ మానవాళికి మార్గదర్శి అని భగవద్గీత పఠనం ద్వారా మన వ్యక్తిగత , కుటుంబ,సామాజిక,పరిష్కారాలు లభిస్తాయి విద్యార్థులు భగవద్గీత పఠనం చేయటం వల్ల జీవితంలో మంచి స్థాయిని వెళ్లతారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల ధార్మిక మండలి అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి,విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు,ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు విద్యార్థినీ,విద్యార్థులు,విశ్వశాంతి హైస్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు రూ 1లక్షా 4 వేలు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక(పెదలంక) గ్రామములోని"స్వాతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు, ఇటీవల వరదలకు ఆర్థికంగా నష్టపోయిన 26 మంది ప్రైవేట్ ఉపాధ్యాయుల కు, ఒక్కొక్క ఉపాధ్యాయుని కి నాలుగు వేల రూపాయల చొప్పున,రూ 1 లక్ష 4 వేలను అప్పుస్మా బాపట్ల జిల్లా కమిటీ వారి సహకారంతో కర్నూలు జిల్లా,డోన్ నందలి' 'శ్రీసుధా విద్యా సంస్థల అధినేత" సుధాకర్"చే ఆర్థిక సహాయం అందించడం జరిగినది.ఈ కార్యక్రమములో అపుస్మ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎం వి రావు,ఉపాధ్యక్షులు అంజి రెడ్డి,సెక్రటరీ ఎస్ రవిశంకర్,ట్రెజరర్ వేల్పూరి నాగేశ్వరరావు,ఈసీ మెంబర్ హయగ్రీవాచారి, ఇతర కరస్పాండెంట్ మిత్రులు పాల్గొనడం జరిగినది.

## బీబీసీ విద్యార్థులు బాపట్ల పట్టణంలో స్వచ్ఛత హి సేవా నిర్వహణ



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ బాపట్ల పట్టణంలో శ్రమదానం కార్యక్రమములను నిర్వహించినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండడం సాధ్యం కాదని కావున ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత కొరకు కృషి చేయాలని తెలిపారు. కారక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కే.రాజేంద్ర, వై.శృతి, వినయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంటు వైర్ తెగిపడి గేదె మృతి



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఉసైల లక్ష్మమ్మ భర్త రాజారావు వారి గేద కోటతిప్పల గ్రామంలోని నరసరాజు భూమి పక్కన ఉన్న పొలంలో మేస్తుండగా మోరవారి పల్లి లీడర్ 11 కెవి విద్యుత్ లైన్ తెగిపడి గేదె చనిపోయింది స్థాని కుల ద్వారా సమాచార తెలుసుకున్న లక్ష్మమ్మ గేద దగ్గరి కి వెళ్లి తమదిగా గుర్తించారు. గ్రామస్తులు గేదె విలువ సుమారు రూ.70వేలు నష్టం వాటిల్లిందని తెలియజే శారు.

# క్లాక్ టవర్ అందుబాటులోకి తెచ్చిన కమీషర్



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన గడియార స్తంభం మరమ్మత్తు పనులను వేగవంతం చేసి నాలుగు వైపులా ఉండే గడియారాల్లో మూడు గడియారాలు మరమ్మత్తులు చేపించి ప్రజలకు క్లాక్ టవర్ అందుబాటులోకి తెచ్చారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని గడియార స్థంబాన్ని కమీషనర్ నిర్మల్ కుమార్ పరిశీలించారు. సంకేతిక కారణాలవలన గత కొన్ని సంవత్సరాలు నుండి పనిచేయకుండా వున్న గడియారాలను పరిశీలించి 3 గడియారలను దగ్గరుండి బాగు చేయించారు. మిగిలిన ఒక గడియారం మేజర్ రిపేరులో ఉన్నందున మద్రాస్ నుండి టెక్నీషియన్‌ను పిలిపించి అతిత్వరలో ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బాపట్ల పట్టణంలో కమిషనర్ నిర్మల్ కుమార్ పై ప్రశంసలతో ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.అనంతరం భావనా రాయణ స్వామి దేవస్థానం వద్ద గోడలకు అటు ఇటు మూత్రవిసర్జన చేస్తూ అపరిశుభ్రంగా వున్న గోడలను,రోడ్డును పరిశీలిం చారు. వెంటనే పాదాచారులకు, వాహనదారులకు అసౌక ర్యం కలగకుండా పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలన్నారు. అనంతరం సాంకేతిక కారణాలతో పనిచేయకుండా వున్న ఐ లవ్ బాపట్ల విద్యుత్ ఆర్చ్‌ను పరిశీలించి, అక్కడ నీరు నిల్వ ఉండుట గమనించి ఇంజనీరింగ్ సిబ్బంది పై ఆగ్ర హం వ్యక్తంచేశారు. కరెంటుకు సంబంధించి కొన్ని తీగలు దొంగి లించినందున లైట్లు వెలగడంలేదు అని ఎలక్ట్రిషన్ చెప్పగా సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

# నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ విజేతలు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నియోజకవర్గస్థాయి వాలీబాల్ జట్టు క్రీడాకారుల ఎంపిక జరిగిందని భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్ అండర్ 17 బాలికల జట్టుకు సుధాశ్రీ,షబీనా, రజియా,సిద్దికా,రఫ్ఫత్,హరిత లు ఎంపిక అయ్యారన్నారు. వాలీబాల్ అండర్ 14 బాలికల జట్టుకు మునిరామలక్ష్మి, యాసినా,రహమత్ లు ఎంపిక అయ్యారన్నారు.బాలుర జట్టుకు పాగోలు వీరవెంకటచరణ్ ఎంపికయ్యాడని, పాఠశా లకు చెందిన 11 మంది బాల,బాలికలు వాలీబాల్ జట్టుకు జిల్లా స్థాయిలో ఆడేందుకు స్థానం పొందారున్నారు. నియో జకవర్గ స్థాయిలో విజేతలు అయ్యేందుకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నా పీఈటీలు అనూల్ హక్,చేబ్రోలు శ్రీనివా సరావు లను, క్రీడాకారులను కరస్పాండెంట్ పి. మల్లికార్జున రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు, చన్నా ఉమామహేశ్వరరావు, బి. శ్రీనివాసరావులు అభినందించారు.

# 3న జరిగే చేనేత సదస్సును విజయవంతం చేయండి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబరు 3వ తేదీన మండల కేంద్రమైన భట్టిప్రోలులోని రైలు పేట చేనేత సహకార సంఘం వర్క్ షెడ్లో చేనేతకు శాశ్వత రక్షణ అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు,సంఘ బాపట్ల జిల్లా కమిటీ నాయకులు మురుగుడు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం భట్టిప్రోలు చేనేత సహకార సంఘం మగ్గాల షెడ్డు వద్ద సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆ హామీల అమలు కోసం కార్యాచరణ నిర్ణయించేందుకు సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బట్టు నాగమల్లేశ్వరరావు,దీపాల సత్యనారా యణ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: స్వర్ణాంధ్రప్రదేశ్-2047 మండల స్థాయి వక్తృత్వ,వ్యాసరచన పోటీలను భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అరుణ కుమారి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ మాట్లాడాతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సలహాలు,సూచనలు స్వర్ణాంధ్ర -2047 అనే అంశం మీద నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసం ఆంధ్ర ప్రదేశ్ ను,భారతదేశాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పోటీలలో విజేతలు గాని నిలిచిన వారు. వ్యాసరచన పోటీలు విజేతలు:వి మధు నాగ శ్రీవల్లి (సూరేపల్లి)యస్ మేఘన(పెసర్లంక),జి వర్షిణి(వెల్లటూ రు), వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారు,ఎస్ నవ్య(సూరే పల్లి) జి వర్షిణి(వెల్లటూరు)వి మధునాగశ్రీవల్లి (సూరేపల్లి)లు గెలుపొందారని తెలిపారు.పోటీలకున్యాయ నిర్ణేతలుగా గుర్రం మురళీ మోహన్,కె శివరామకృష్ణలు వ్యవహరించారు.

# హెచ్ పి సి సెంటర్ల ద్వారా పాల సేకరణ పాడి రైతులకు లాభదాయకం



నిజాంపట్నం, మేజర్న్యూస్: హెచ్ పి సి సెంటర్ల ద్వారా పాడి రైతులకు ఎంతో లాభదాయకమని హెరిటేజ్ ప్రాంతీయ అధికారి పి. నాగ అప్పారావు రైతులకు సూచించారు. హెరిటేజ్ లిమిటెడ్ బట్టిప్రోలు వారి ఆధ్వర్యంలో మండలంలోని శింకపాలెం గ్రామంలో ఆన్లైన్ పాల సేకరణ కేంద్రం హెచ్పి నందు శుక్రవారం పాడి రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగ అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖచ్చితమైన ధర, తూకం ఉందన్నారు. 10% వెన్న శాతమునకు లీటర్ పాలకు రూ 84 మరియు ప్రతి లీటర్ పాలకు 3 నెలలకు ఒకసారి రూ 2% శాతం బోనస్ ఇస్తున్నామన్నారు. పారి రైతులు పాడి పశువులు కొనుగోలుకు ఫిన్ లిజ్ లిమిటెడ్ ద్వారా రుణాలు కలిపిస్తుందన్నారు. మరియు పశువుల దాణా, మినరల్ మిక్సర్ పై రాయితీ ఇస్తుందన్నారు. పశువుల పోషణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశుదాన, మినీ దాన అందజేశారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు యూనిట్ మేనేజర్ ఎస్ కె ఖాదర్ వలీ, పరివేక్షకులు జానా నాగేశ్వరరావు, స్థానిక హెచ్ పి ఆర్ డి. ప్రసాద్, పల్లపట్ల, పూడివాడ పాడి పశు రైతులు పాల్గొన్నారు.

## పూజలు చేసిన విహెచ్పి



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్ సెంటర్ రామాలయంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో 108 సార్లు ఓం నమో వెంకటేశాయ నామాలు ఉచ్చరించి. స్వామి వారికి క్షమాపణ కోరినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు ప్రతాప్, సూరిబాబు, శివ, విశాలాక్షి, నాగేశ్వరమ్మ, పంతులు శ్రీనివాసచార్యులు, కుమారి భక్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛత హి సేవా



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం నాడు కళాశాల ప్రాంగణంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన 11వ రోజు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్లకి ఇరువై పుల ఉన్న పిచ్చిమొక్కలను, గడ్డిని తీసి శుభ్రం చేశారు. ప్రాంగ ణంలో ఉన్న ప్లాస్టిక్ పదార్థాలను చెత్తను సేకరించారు. కళాశాల ఎన్ ఎస్ఎస్ అధికారులు డా. విమల బీర,డా. బ్లెస్సీ సాగ ర్ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సమాజసేవ పట్ల ప్రేరేపిం చారు. విద్యార్థిని విద్యార్థులకు సేవ పట్ల ఉన్న ఉ త్సాహానికి అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీం ద్ర కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన లక్ష్మిసాయి



నగరం, మేజర్న్యూస్ : రేపల్లె నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన ఎస్జిఎఫ్ ఆటల పోటీలు కం క్రీడాకారుల ఎంపికలో పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అండర్ 17 రన్నింగ్‌లో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బదరీనారాయణ తెలిపారు. శుక్రశారం ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అండర్ 17 రన్నింగ్‌లో ప్రథమ స్థానం సాధించిన అద్దంకి లక్ష్మిసాయిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ సుబ్బారావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు నెహ్రూ, రాఘవయ్య, లక్ష్మణరావు, సుదర్శన్, రమేష్, రాజ్యలక్ష్మి, అనూరాధలు అభినందించారు.

# పెండింగ్ కేసులపై దృష్టి పెట్టండి

**మొదటి పేజీ తరువాయి** అత్యాచారం కేసుల్లో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. అదేవిధంగా స్కూల్లు కాలేజీలో అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేయాలన్నారు. పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా సైన్‌బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా, విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరగా పూర్తి చేయాలని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలి జరిగేలా చూడాలన్నారు. యూనిఫాం సర్వీస్ నిర్వహించే ప్రతి సిబ్బంది ఎంతో నియమ నిబంధనలతో విధులు





నిర్వర్తించాలని, సిబ్బంది ప్రవర్తన సరిగా లేకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు.

**ప్రతిభకు ప్రశంస**

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన బాలుడు హత్య కేసులో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ప్రస్తుతం పామూరు సిఐ భీమా నాయక్, ప్రస్తుతం బి.విపేట ఎస్సై రవీంద్రనాథ్ రెడ్డి కోర్టు లైజన్ కానిస్టేబుల్ వరదయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు, ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, పోలీస్ లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, సీఐలు, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

**నేడు వాక్ అండ్ రన్**

29 తేదీన వరల్డ్ హార్ట్ డే సందర్భంగా రేపు 28 తేదీన శనివారం ఉదయం 6.30 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్, పార్కు, మంగమూరు జంక్షన్ మీదుగా పోలీస్ కళ్యాణ మండపం వరకు వాక్ అండ్ రన్‌ను ప్రకాశం ఎస్పీ ప్రారంభించనున్నారు.

# ఫ్రీ హెూల్డ్ భూముల్లో రెవెన్యూ అధికారుల మాయాజాలం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గత వైసీపీ ప్రభుత్వంలో 20 ఏళ్లు నిండిన ప్రభుత్వ భూములకు భూ హక్కును కల్పిస్తూ జిఓ జారీ చేసింది రెవిన్యూ అధికారులు గత నాయకులతో కుమ్మక్కు అయ్యి తమ ఇష్టానుసారంగా ఫ్రీ హెూల్డ్ భూములుగా మార్చుకున్నారు.




తర్లుపాడు మండలంలో 5227 ఎకరాలు ఫ్రీ హెూల్డ్ కాగా అందులో ఎక్కువగా బుడ్డపల్లి, లక్ష్మక్కపల్లి, నాగేళ్లముడుపు, మంగళకుంట, కేతగుడిపిగొల్లపల్లి, తదితర గ్రామాలలో ఎక్కువగా అక్రమాలు జరిగాయి. కేతగుడిపిలో సుమారు 100మందికి అనర్హులకు ఫ్రీ హెూల్డ్ భూములుగా మార్చారు. ఎకరాకు 30 వేలు విఆర్ఓ రంగయ్య, డిటి ఖలీల్ డబ్బులు తీసుకొని అనర్హులకు ఫ్రీ హెూల్డ్ చేసారని గ్రామస్థులు గత సోమవారం సబ్ కలెక్టర్ వెంకట్ త్రినాథకు ఫిర్యాదు కూడా చేశారు. మండలంలోని మరికొంత మంది విఆర్ఓలు కూడా ముడుపులు తీసుకొని 2013, 2014లో అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న భూములను ఫ్రీ హెూల్డ్ భూములుగా మార్చారు. ఈ అక్రమాలు ఎక్కువగా కేతగుడిపి, లక్ష్మక్కపల్లి, మంగళకుంట, బుడ్డపల్లి, గొల్లపల్లి, కలుజువ్వలపాడు, నాగేళ్ళముడుపులలో జరిగాయి, ప్రస్తుతం ప్రభుత్వం ఫ్రీ హెూల్డ్ భూములపై తర్లుపాడు మండలానికి విచారణ అధికారిగా సివిల్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణను నియమించింది. ఈయన గత బుధవారం విఆర్ఓలతో, సర్వేలతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం పలు గ్రామల్లో అక్రమాలకు పాల్పడిన విఆర్ఓలనే మరలా సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన విఆర్ఓలతోనే విచారణ చేస్తే ఎలా అక్రమాలు బయటకు వస్తాయని ప్రజలు చర్చించు కుంటున్నారు. జిల్లా అధికారులే విచారణ చేస్తే మండలంలో భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం వుందన్నారు.

# రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి** చర్యలు తీసుకోవాలన్నారు. రబీ 2024కు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో వుంచుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ 2024లో 45 వేల సిసిఆర్‌సి కార్డులు కౌలు రైతులకు ఇచ్చేలా లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 42,033 కార్డులు జారీచేయడం జరిగిందని, మిగిలిన కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పొలం బడి కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు రైతాంగానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మత్స్య, పశు సంపద పై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత రైతాంగానికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. రైతు పండించిన పంటకు మార్కెట్‌లో గిట్టు బాటు కలిగేలా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాధారంపై పంటలు ఉన్నందున, జిల్లా డ్రిప్ ఇరిగేషన్ విధాన్నాని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపి చంద్, ఎపిఎంఐపి పిడి రమణ, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్ కుమార్, మార్కెటింగ్, ఎపి సీడ్స్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** ప్రకటించారు. బాపట్ల జిల్లాలోని బీచ్‌లకు పర్యాటకులు నిరభ్యంతరంగా రావచ్చని తెలిపారు. బీచ్‌ల వద్ద గజ ఈతగాళ్లను నియమించామన్నారు. సముద్రంలో మునగడానికి వచ్చిన పర్యాటకులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా 100 మీటర్లకు ఒక గజ ఇతగాడు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. బీచ్‌ల వద్ద మెరైన్ పోలీసుల పర్యవేక్షణ మరింత పెంచామన్నారు. పర్యాటకులు, సందర్శకుల సంరక్షణ కొరకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన బీచ్ లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ న్నారు. బాపట్ల జిల్లాలోని బీచ్ లకు బ్లూ ఫ్లాగ్ స్థాయి రానుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ప్రపంచ పర్యాటక సంస్థ ఇప్పటికే పరిశీలన ప్రక్రియ ప్రారంభించిందన్నారు. మన జిల్లాలోని బీచ్‌లు పరిశుభ్రంగా ఉండడం, సముద్రంలోని నీరు ఎలాంటి రసాయనాలతో కలుషితం కాలేదన్నారు. ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతంగా ప్రత్యేక గుర్తింపు లభించడానికి రెండో దశ పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందుతాయన్నారు. పర్యాటకుల కొరకు బీచ్‌ల వద్ద కుర్చీలు టేబుల్స్‌ను రిసార్ట్స్, హెూటళ్ల యజమానులు ఏర్పాటు చేయాలని సూచించారు.

బీచ్‌ల వద్ద పబ్లిక్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని రిసార్ట్స్ యజమానులు జిల్లా సంయుక్త కలెక్టర్‌ను కోరారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని, భోజనం తయారీ హెూటళ్ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలన్నారు. గజ ఈతగాళ్లకు పంచాయితీల నుంచి వేతనం చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, పర్యాటక ప్రాంతాలలోని రిసార్ట్స్, వసతి ప్రాంతాలకు రాయితీలు కల్పించాలని విన్నవించారు. తక్షణమే పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి.సురేష్, రిసార్ట్స్, హెూటళ్ల యజమానులు, చిరు వ్యాపారాలు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దల త్యాగాల స్ఫూర్తితో అభివృద్ధి చేద్దాం

**మొదటి పేజీ తరువాయి** పట్టిబండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజలందరికీ కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ప్రజా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. జనతా వస్త్రాలు, రూపాయి కిలో బియ్యం, ప్రతి పేదవానికి పక్కా ఇల్లు, మండల వ్యవస్థ ఇలా అనేక సంస్కరణలు తీసుకువచ్చి రాజకీయ చైతన్యానికి నాంది పలికారని చెప్పారు. దర్శి ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. గ్రామ పెద్దలు పెద్ద సుబ్బారావు మన గ్రామ అభివృద్ధికి ఆయన సర్పంచ్‌గా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. మా తాత గొట్టిపాటి హనుమంతరావు ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా, జడ్పీ చైర్మన్‌గా అనేక పదవులు చేసి ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. జలాలను వృథాగా పోనివ్వకుండా వాగులు వంకలు అనుసంధానం చేస్తూ గుండ్లకమ్మ నదిపై ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి, అనేక గ్రామాల్లో సాగునీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం పెద్ద ప్రయత్నం చేసిందన్నారు. అయితే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను సరిగ్గా పట్టించుకోకపోవడంతో మూలనపడ్డాయని, వీటన్నింటినీ తిరిగి పునర్నిర్మానం చేసేందుకు నా వంతుగా నేను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో తాగు, సాగునీటి వసతులు, రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా సహకారంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియ జేశారు. మీ అందరిలో ఒకరిగా, మీ కుటుంబంలో సోదరిగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని, వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజామన్ననలు అందుకుంటుందోని వివరించారు. ఈ కార్యక్రమానికి వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.





# నూతన ఎంపిడిఓగా వల్లపనేని జ్యోతి బాధ్యతలు స్వీకరణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు నూతన ఎంపీడీవోగా శుక్రవారం వల్లపనేని జ్యోతి బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎంపిడిఓగా పనిచేస్తున్న శ్రీనివాసరావు మార్టూరుకు బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవోకు మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బిసి సెల్ మండల అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, శుద్ధపల్లి అనిల్, మద్దిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారావు, హరిబాబు, వేల్పుల నాగరాజు, పాటిబండ్ల చెంచయ్య, రావి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన ఎంపీడీవో వల్లపనేని జ్యోతికి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏఓ సుబ్బారావు, ఇఓపిఆర్‌డి కొండపి రఘుబాబు కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన ఎంపీడీవో ఘనంగా స్వాగతం పలికారు.

## ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా



కనిగిరి, మేజర్‌న్యూస్: నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో శుక్రవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడం చాలా అవసరం అన్నారు. ఈ విధమైన జాబ్ మేళాలు యువతకు మంచి వేదికగా నిలుస్తాయని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న కృషిని మెచ్చుకో దగినదని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ మాట్లాడుతూ సంస్థలు, విద్యార్థులు మధ్య వారధిగా ఈ జాబ్ మేళా పనిచేస్తుందని అన్నారు. డీఈఓ టీ.భరద్వాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను అందించడానికి ఈ విధమైన మేళాలు అవసరమని ఇది మంచి అవకాశమని అభిప్రాయపడ్డారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజ మాట్లాడుతూ ఏపీఎస్ఎస్డీ ద్వారా వివిధ సంస్థలు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నాయనీ, యువత తగిన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ జాబ్ మేళాలో 20 కంపెనీలు పాల్గొనగా 464 మంది హాజరుకాగా 188 మంది ఎంపికకాగా 48 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు. ఈ కార్య క్రమంలో జెడియం రజనీ కాంత్, ప్రిన్సిపాల్ జె.ఉషా రాణి, మాజీ యంపిపి నంబుల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## బగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్లలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయములో సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆలయానికి విచ్చేసి భక్తి ప్రపత్తులతో ఆలయ ప్రదక్షిణ లు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానము లో నూతన కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కొణిదెన నాగేశ్వరరావు వేద ఆశీర్వచనం జరిపించి శాలువా తో సన్మానించి చిత్రపటాన్ని బహూకరించారు. రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార స్వామి తన మిత్ర బృందంతో అమ్మవారి ఆల యానికి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద ఆశీర్వాదాలు జరిపించి శాలువాతో సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు.

## ఇచ్చిన మాట తప్పని గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని క్రిస్టియన్ పాలెంలో ఎన్నికల ప్రచారంలో మహిళలకు మంచినీటి కొరత నివారించుటకు వాటర్ ప్లాంట్ అడగగా ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ప్లాంట్‌కు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేశారు. వాటర్ ప్లాంట్ అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా డాక్టర్ లక్ష్మి కోరిక మేరకు ఆర్ఓ ప్లాంట్‌కు కావలసిన మిషనరీ అందచేశారు. షెడ్ మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, తహసీల్దార్ శ్రావణ్, మున్సిపల్ కమిషనర్ మహేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కలిసిన ఎలక్ట్రికల్ ఏడీ శ్రీనివాసరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కంభం నూతన ఏడీగా బాధ్యతలు స్వీకరించిన కేసరి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి సన్మానించారు. కంభం మండలంలో ప్రజలకు, రైతులకు ఏ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కంభం, బెస్తవారిపేట, గిద్దలూరు ఏఈలు నరసయ్య, ఎస్.ఎస్.రావు, నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు మేడం భాస్కర్ రెడ్డి, కాశిరెడ్డి, గోపిరెడ్డి, చేరెడ్డి చిన్న కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్య

### ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తామని అదే సందర్భంలో విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరంగా తీసుకునే చర్యలు కూడా తీవ్రంగా వుంటాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ సిబ్బందికి తెలిపినారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. సిబ్బంది వారికి వున్న శాఖ పరమైన సమస్యలు, వ్యక్తిగత, ఆరోగ్య పరమైన సమస్యల కారణంగా బదిలీలు సంబంధిత విషయాల గురించి ఎస్పీకి విన్నవించుకున్నారు. గ్రీవెన్స్ డే లో కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ వరకు మొత్తం 175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న పోలీస్ స్టేషన్లకు బదిలీ చేశారు.ఒకే పోలీస్ స్టేషన్ లో 5 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన 73 మందికి, ఆరోగ్యపరమైన, వ్యక్తిగత సమస్యలతో బదిలీ కోరుకున్న 102 మందికి మొత్తం 175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సీనియార్టీ ఆధారంగా వరుసగా ఒక్కొక్కరిని పిలిచి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న ఖాళీల వివరాలు స్క్రిన్ పై ప్రదర్శించారు. ఖాళీల ఆధారంగా సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినారు. బదిలీలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడం పట్ల పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేసినారు. ఏ సెక్షన్ సూపర్నెంట్ షేక్.కరీముల్లా ఖలీషా వలి, ఎస్.బి సిఐ జి.నారాయణ, సిసి హరికృష్ణ, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, ఏ 1 నరేంద్ర సుభాష్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 29న ఉచిత మెగా వైద్య శిబిరం

- ఆస్టర్ రమేష్ హాస్పటల్, ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం
- వైద్య శిబిరానికి ప్రముఖ వైద్యులు హాజరు
- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ గుంటూరు, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కారంచేడు మండలం "స్వర్ణ" గ్రామంలో ఈనెల 29న ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రమేష్ హాస్పటల్ సహకారంతో నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని లక్ష్యంతో ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల నిరంతరం వివిధ శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రధానంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఉచిత మెగా వైద్య శిబిరాలు, సేవకార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రమేష్ హాస్పటల్ సహకారంతో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందించడం జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు బర్డ్ హాస్పిటల్ మాజీ సంచాలకులు డాక్టర్ గుడారు జగదీష్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్.నెలకుదిటి అనిత, సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎల్.రామారావు, మెదడు, నరముల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్.అరుణ్,ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్. బడిపాటి రాజు, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణురాలు డాక్టర్. శుభకట్టా పాల్గొంటారని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి వచ్చే రోగులు పాత రిపోర్టులు తీసుకురావాలన్నారు. ఈ మెగా ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం వివరాల కోసం 9170366 66706, 8977899999ను సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యేకు పలువురు దాతలు రూ.93396లు విరాళాలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమ వంతుగా పలువురు దాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. టి.ఆర్.ఆర్ జూనియర్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు కలిసి రూ.48,396లు చెక్కును వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు అందజేశారు. బద్దిపూడి గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి రూ.10వేలు, కందుకూరు పట్టణానికి చెందిన పిరతల బాలాజీ రూ.10వేలు, పువ్వాడి రమేష్ రూ.5వేలు, పువ్వాడి నరసింగ రావు రూ.5వేలు, మాదాల మాల్యాద్రి రూ.5వేలు, మాదాల నరసింగరావు రూ.5వేలు, గనిపినేని వెంకటరావు రూ.5వేలు, పలు వురు దాతలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు. దాతలకు ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పాల్గొన్నారు.

## వరద బాధితులకు టీడీపీ నాయకుల ఆర్థిక సాయం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ నివాసంలో శుక్రవారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయ నిమిత్తం చెక్కును ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు అందజేశారు. మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు రూ.50వేలు, శీలం రామారావు రూ.50 వేలు, పమిడి వెంకటేశ్వర్లు రూ.5వేలు, మలసాని నరసింహారావు రూ.5,500లు, మలసాని శ్రీను రూ.5వేలు, నీలం శ్రీరాములు రూ.5 వేలు, మిట్నసల వెంకట్రావు రూ.5 వేలు, అరుంధతి కాలనీ వాసులు రూ.1500లు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

## మానవత్వం జగన్ మతం: చల్లా రామయ్య



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కులాలను మతాలను ప్రాంతాలను ప్రజలను అందరినీ ఒకేలాగా చూసే జగన్మోహన్ రెడ్డి మతం మానవత్వం అని తెలిపారు చల్ల రామయ్య. మాజీ సిఎం జగనన్న ఏ మతానికో కులానికో చెందిన నాయకుడు కాదని తన పాలనలో అన్ని కులాలకు మతాలకు అతీతంగా పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రభుత్వాన్ని నడిపిన జననేత మాజీ సిఎం జగనన్న అని తెలియజేశారు బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని కులాల మతాల ప్రజలు కలిసి మెలిసి ఎంతో ఆనందంగా ఉన్నారని కానీ కూటమి పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురేం ధరేశ్వరిలు వెంకటేశ్వర స్వామి ప్రసాదం తిరుమల లడ్డూ విషయంలో రాజకీయాలు చేస్తూ భక్తుల మనోభావాలతో ఆడుకు ంటున్నారని తెలిపారు.










### కలెక్టర్ ను కలిసిన నూతన అధికారులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు నూతన అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించిన వారిలో పి.గ్లోరియా రెవెన్యూ డివిజనల్ అధికారిని, తేతలి కృష్ణ పరందామ రెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి, ఎం అనంతరాజు ఎస్ ఈ, ఆర్ డబ్ల్యు ఎస్, ఎస్ అధికారి, బి.ప్రకాష్ రావు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్య తోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతో దోహద పడతాయన్నారు .క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుడ్యానికి ఎంతో ఉపయోగపడతా యని తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కరెడ్డి, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, పశు వైద్యాధికారి బత్తుల బాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో బడే నాయబ్ రసూల్, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం నెల్లూరు నగరంలో మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రపూర్, మహారాష్ట్ర కుటుంబసభ్యులు అయిన మండలానికి చెందిన విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి షేక్ మౌలాలి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా మండలంలోని పలువురు నాయకులతో బడేనాయబ్ రసూల్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో షేక్ బడేనాయబ్ రసూల్, షేక్ బుజ్జి(సర్పంచ్) సయ్యద్ బీబీదౌలత్ (మాజీసర్పంచ్) ఆర్.కె.వలి, షేక్ నాయబ్ రసూల్ బ్రదర్స్, గోను చంద్రశేఖరరెడ్డి బ్రదర్స్, ఖాశింపీరా, అంకయ్య, కోవిలంపాడు పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్‌గా వాసుదేవరెడ్డి బాధ్యతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సబ్ రిజిస్ట్రార్‌గా ఏ.వాసుదేవరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న గిరిజ మార్కాపురం సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యారు. చీమకుర్తి సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న ఏ వాసుదేవరెడ్డి కనిగిరి సబ్ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. నూతన సబ్ రిజిస్ట్రార్‌ను సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెలుగు ఏపియంగా ఆకుమాను సుబ్బారావు బాధ్యతలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల వెలుగు ఏపియంగా కాకుమాను సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో కృష్ణా జిల్లా నందివాడ మండలం నుండి బదిలీ పైమద్దిపాడు రావటం జరిగింది. 'ఇది మంచి ప్రభు త్వం' కార్యక్రమంలో గ్రామాల్లో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు నుండి బదిలీ పై నాగులుప్పలపాడు మండలం వెళ్లిన ఏపియం బత్తుల నరేంద్ర కుమార్, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షులు దివ్య వాణి, కార్యదర్శి నాగేంద్రం, అకౌంటెంట్ వెంకట రత్నం, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వందరోజుల పాలనకు ప్రజల మద్దతు

**డాక్టర్ ఖైత్తేపల్లి షాలెం రాజు**



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వందరోజుల సుపరిపాలన పట్ల రాష్ట్ర ప్రజలు హర్షాతిరేకలు వ్యక్తపరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు, శుక్రవారం మండల కేంద్రం అమృతలూరులో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వారం రోజులు నుండి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పట్ల చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజల్లోకి వెళ్ళగా రాష్ట్ర ప్రజలు హర్షాతిరే కాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత ఐదేళ్ల అరాచక పాలన నుండి బయటపడ్డామన్న ఉద్దేశం అనుభవజ్ఞుడైన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సుపరిపాలన గురించి ప్రజలు బేరిజు చేసుకుంటూ వంద రోజుల పాలనకు ఆమోదం తెలుపుతున్నారని గుర్తు చేశారు.ఇది మంచి ప్రభుత్వం ద్వారా ప్రజల్లోకి వెళ్లిన ప్రజాప్రతితులకు అధికారులకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ సమిష్టిగా గ్రామాలను బాగు చేసుకుందామని భావిస్తున్నా రన్నారు. గత ప్రభుత్వ పాలనలో అవినీతి అరాచకాలకు హద్దులు లేకుండా పోయాయని కూటమి ప్రభుత్వంలో ప్రజా జనరంజక పాలన నడుస్తూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు సక్రమంగా చేరువవుతున్నాయని ప్రజలు గుర్తించార న్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం శ్రమిస్తున్నారని అందుకు తగిలిన రీతిలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తున్నట్లు షాలెం రాజు గుర్తు చేశారు. వేమూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, పార్లమెంటు సభ్యులు తేన్నేటి కృష్ణ ప్రసాద్ లు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నట్టు తెలియజేశారు. మండల గ్రామాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా నిధుల సమీకరించి రోడ్ల నిర్మాణం చేపట్టిన విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, గత ప్రభుత్వంలో అధ్వానంగా ఉన్న రోడ్లను నిర్మించుకునేందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నట్టు వివరించారు. ఇటువంటి మంచి ప్రభుత్వానికి ప్రజల మద్దతు అన్నివేళలా ఉంటుందని దానికి నిదర్శనమే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు అందించిన మద్దతు నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో కూడిన సుభిక్ష పాలన అందించడం జరుగుతుంది డాక్టర్ కైదేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు.

# అక్రమ బదిలీలపై విద్యుత్ ఉద్యోగులు నిరసన




కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యుత్ సంస్థలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి బదిలీల నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా బదిలీల జాబితాలో లేకపోయినప్పటికిని బదిలీలు చేపట్టడంపై విద్యుత్ ఈఈ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం నిరసన తెలియజేశారు. ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజనం విరామం సమయంలో 1104 యూనియన్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గత ప్రభుత్వంలో విద్యుత్ సంస్థలో ఉన్నటువంటి సబ్ స్టేషన్లను ప్రైవేటుపరం చేయడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్.హరిబాబు కనిగిరిలో జాయిన్ అయినప్పు డే ప్రపోజల్స్ తయారు చేసి పై వారికి పంపించి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 వారి కార్మికుల చేత గౌరవ హైకోర్టు వెళ్లి ప్రైవేటీకరణ పై స్టే తీసుకొచ్చినప్పటికిని స్టే పై కొనసాగుతున్న వారిని బదిలీల నియమ నిబంధనలో జాబితాలో వారు రాకపోయినప్పటికిని ఈఈ స్వార్ధ ప్రయోజనాల కోసం వారిని మార్చి బదిలీ చేసి ప్రైవేటీకరణకు సుగమం చేశారని విమర్శించారు. ఎన్నిసార్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సంప్రదించిన కాలయాపన చేసి ఈరోజు వరకు వాటికి శాంక్షన్ చేయకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమ న్నారు. అక్రమ బదిలీలపై విచారణ జరిపించి అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ యల్ ఎస్ఎస్ అనిల్ కుమార్, కార్యదర్శి సీహెచ్ హరిక్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏస్.శ్రీనివాసులు, షేక్ అబ్దుల్ కరీం, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.క్రిష్ణ, ట్రెజరర్ జి.రమేష్, ఆరు మండలాల పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలోని పనితీరు శభాష్

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ సర్కిల్ సీఐ భీమానాయక్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినం దిస్తూ ప్రశంసా పత్రం అంద జేశారు. 2018 సంవత్సరంలో అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడు హత్య కేసులో సమర్థవంతంగా కేసు దర్యాప్తు జరిపి నేరస్తుడికి శిక్ష పడేలా చేసిన నాటి పామూరు సీఐ భీమానాయక్‌ను ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందిస్తూ శుక్రవారం ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో ప్రశంసా పత్రం అందజేశారు.




# ట్రంకురోడ్డులో అక్రమ కట్టడాలు తొలగింపు



టంగుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ట్రంకు రోడ్డులో గల రోడ్డుకి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలలో గత నాలుగు రోజులుగా తొలగిస్తున్నారు. మండల కేంద్రమైన టంగుటూరు గ్రామానికి కొండేపి ప్రాంతం నుండి, కామేపల్లి ప్రాంతం నుండి నిత్యం వందల సంఖ్యలో టంగుటూరుకు వచ్చి వారు పను లు చూసుకుని తిరిగి సొంత గ్రామాలకు వెళుతూ ఉం టారు. అలాగే ఒంగోలుకి వెళ్లేవారు, సింగరాయకొండ వైపు వెళ్లేవారు ఉదయం 6 గంటల నుండి సాయం త్రం 6 గంటల వరకు ప్రయాణిస్తూ ఉంటారు. టంగుటూరు పట్టణ జనాభా 20వేలమంది ఉన్నారు. వీరుల అనేకమంది వివిధ కూలి పనులు నిమిత్తము ట్రంకు రోడ్డు నుండి వివిధ ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. మండలంలోని 18 గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రమైన టంగుటూరు వచ్చి వివిధ పనులు చూసుకొని వెళ్లేవారుంటారు, మరి కొంతమంది ప్రభుత్వ కార్యాలయాల వద్ద వచ్చి తమ పనులు చూసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో టంగుటూరు టంకు రోడ్డులో ఆర్టీసీ బస్సులు తిరగాలన్న, కారులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరగాలన్న రోడ్డుకి ఇరువైపులా అక్రమ కట్టడాలు వలన ట్రాఫిక్‌కి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనితో సాధారణ ప్రయాణికులు ట్రంకు రోడ్డులో నడవడానికి సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతుం టే, మరోపక్క ఆర్టీసీ ప్రయాణికులు బస్సు కోసం ఎదు రు చూసే సమయంలో నిల్చోటాని కూడా స్థలము లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామపం చాయతీ తీర్మానం మేరకు, రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులు,పోలీసులు సమిష్టిగా పనిచేసే ట్రంకు రోడ్డులో ఉన్న అక్రమ కట్టడాలను తొలగిస్తూ, రోడ్ల మధ్య ఏర్పాటు చేసుకున్నా చిల్లర వ్యాపారస్తుల బల్లలను తొలగిస్తూ ట్రంకు రోడ్డు ఇరువైపులు ఉన్న అక్రమ కట్టడాలు తొలగించడం అధికారులు వేగవం తం చేశారు. ఈ ప్రక్రియ తదుపరి ట్రంకు రోడ్డు ఇరు వైపులా రోడ్డును వెడల్పు చేసి మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాలు వేసి టంగుటూరు ట్రంకు రోడ్డు సెంటర్ చిన్న సిటీ లాగా తీర్చిదిద్దడానికి స్థానిక టిడిపి నాయకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# తూతూ మంత్రంగా సాగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

- క్షేత్రస్థాయిలో కనిపించని పర్యవేక్షణ
- ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలన కార్యక్రమంపై ప్రజలకు వివరించని అధికారులు




పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో అధికారులు విఫలం చెందారు. 100 రోజుల పాలనలో చేసిన కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించి కరపత్రాలను అందజేయాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అబాసు పాలయింది. నాటి వైసిపి పాలనలో కొనసాగిన అధికారులు నాటి పాత పద్ధతిలోనే కొనసాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు ఆ వైపు చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు పాత పద్ధతిలోనే కొనసాగుతున్నారు. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉంది అన్నట్లు తయారయింది. పామూరు మండలంలో అధికారుల పనితీరు. నియోజకవర్గ కేంద్రం అయిన కనిగిరి తర్వాత పామూరు మండలం భూమికగా ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి అందరూ సంతోషప పడుతున్న నేపథ్యంలో టిడిపి అధినేత సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పట్టణంలో అధికారులు, టిడిపి కూటమి నాయకులు కలిసి ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేసి స్టిక్కర్లు అంటించారు. గ్రామాలలో మాత్రం అరకొరగా నిర్వహించి ఫొటోలకు ఫోజులు ఇచ్చారే గాని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసిన దాఖలు కనిపించలేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు ఆ వేపు కన్నెత్తి చూడకపోవడంతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం తూతూ మంత్రంగా జరిగింది. కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఆలో చనతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ప్రజలకు వివరించాలని ఆదేశాలు జారీ చేస్తే గ్రామాలలో అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్యక్రమం నీరుగారింది.

## ఎన్‌సీసీ క్యాడెట్లకు ఉద్యోగావకాశాలు



నగరం, మేజర్ న్యూస్ : ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణతో మసలుకుంటూ సమాజ హితవుకోరుకుంటారని, క్యాడెట్లకు రిజర్వేషన్ ఉన్నందున ఆయా రంగాల్లో మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. శుక్రవారం కళాశాలలో 22 ఆంధ్ర బెటాలియన్ తెనాలివారు కళాశాల విద్యార్థులు 90 మందికి ఎన్‌సీసీ ఎంపిక పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరి కృష్ణ మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరిన వారికి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు తోహదపడతాయన్నారు. తొలుత 22 ఆంధ్ర బెటాలియన్ కామండర్ ఉదయ్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహేష్‌లు ఎన్‌సీసీ కార్యాలయాన్ని పరిశీలించి కేడెట్లకు తగు సూచనలిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను కలిసిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాధ్యతలు స్వీకరించిన బి ప్రకాష్ రావు ను మర్యాద పూర్వకంగా కలసిన యానాది హక్కుల పోరా ట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరు వీధుల శంకర్ ప్రసాద్ అడ్వకేట్, జిడుగు బాల కోటేశ్వ రరావు, గేరా రమేష్ మర్యాద పూర్వకంగా కలసి శాలు వా, పుష్ప గుచ్ఛాంతో సన్మానించడం జరిగింది. బాపట్ల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మీరు జిల్లా లోని మా యానాది కాలనీలు పర్యటించి వారి సమస్యలను పరిశీ లించాలని తిరు వీధుల శంకర్ ప్రసాద్ కోరారు. ఈ సమ స్యలపై సానుకూలంగా స్పందించి నా వంతుగా జిల్లా లోని యానాదులకు ఆర్ధికంగా ఎదుగుదలకు నా వం తు కృషి చేస్తానని ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హామీ ఇచ్చారని తెలిపారు.

## నూకసాని బాలాజిని కలిసిన కత్తి కిషోర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతునిపాడు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కత్తి కిషోర్ ఒంగోలులో ఎన్టీఆర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, ప్రకాశం జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శివ యాదవ్, కత్తి అజయ్ రూబేన్, ఏలియా చారి తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల వాని పాలెం ఎంపీడీవో గా ఐ.సత్యనారాయణ



పిట్టల వాని పాలెం, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం ఎంపీడీవో సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం పిట్ట లవాని పాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఐ.సత్య నారాయణబాధ్యతలు స్వీకరించారు.కార్యాలయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శిలకు అభినందనలు తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపముఖ్య మంత్రి,జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గ మని, అందుకు మాజీమంత్రి పేర్నినాని తగిన మూల్యం చెల్లించుకుంటావని జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ హెచ్చరించారు. శుక్రవారం వేమూరు కార్యాలయం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని మాటలు దయ్యాలు వేదాలు వల్లించ్చినట్లు ఉందని,నీచ సంస్కృతి కలిగి న మీరా పవన్ కళ్యాణ్ పై మాట్లాడేది అని ఆమె దుయ్యబట్టారు.తక్షణమే పవన్ కళ్యాణ్ కు క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.వైసీపీ దొంగలముఠా, పవన్ కళ్యాణ్ అభిమానులను,జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. ఎన్నికల పవి త్రమైన తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యి కల్తీ వివాదంపై ఆధారాలతో సహా బయటకు వస్తే దానికి జగన్ సమాధానం చెప్పకుండా దాటవేయడం పిరికి పంద చర్యగా ఆమె అభివర్ణించారు. వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసే ప్రతీ కుక్కకి జనసేన ధీటుగా సమాధానం చెబుతుందన్నారు.తిరుమలలో జరిగిన అపచారానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టి,సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపు నిస్తే,మాజీ మంత్రి పేర్ని నాని పవన్‌పై అవ్వాకులు,చవ్వాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో బాధ్యులైన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని,చట్టప్రకారం కఠినశిక్ష అనుభవించక తప్పదని అనూరాధ స్పష్టం చేశారు.

# జిల్లా స్థాయి క్రీడలకు దోర్నాల బాల, బాలికలు ఎంపిక




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థులు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వై.పాలెం నియోజకవర్గ స్థాయి వివిధ క్రీడాంశాలందు అద్భుతమైన ప్రతిభను కనపరిచి జిల్లా స్థాయి క్రీడా ఆటల పోటీలకు 31 మంది అండర్ -14, 17 బాల, బాలికలు ఎం పికైనట్లు దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యా యులు ఎస్.వి.నారాయణ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈ ఎంపి క కార్యక్రమం వై.పాలెం నియోజకవర్గ స్థాయి క్రీడా, ఆటల పోటీలను సెప్టెంబర్ నెల 24 తేదీన ప్రభుత్వం ఉన్నత పాఠ శాల వై.పాలెం నందు అథ్లెటిక్స్ ఈవెంట్స్ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈనెల 26వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల దరిమడుగు నందు గేమ్స్ నిర్వహించారని తెలిపారు. ఈ నియోజకవర్గ స్థాయిలో జరిగిన వివిధ క్రీడాంశములలో ప్రాతినిధ్యం వహించి, మం చి ప్రతిభను కనబరిచి త్వరలో జరగబోయే "జిల్లా స్థాయి" క్రీడా పోటీలకు (అథ్లెటిక్స్ ఈవెంట్ నందు 12మంది,గేమ్స్ పోటీలకు 19 మంది ఎంపికైనట్లు తెలిపారు. బాల, బాలి కలు ప్రతిభను చాటి, జిల్లా స్థాయి క్రీడా ఆటల పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.నా రాయణ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ వి.నాగ మూర్తి, ఉపాధ్యా యులు విజయ మాణిక్యం, అనసూయ దేవి, కిరణ్ కుమా ర్, పోలయ్య, మీటే నాయక్ వెంకట శివ కుమారి, చంద్ర మౌళి, శిరీష, ఆంజనేయులు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. వ్యాయామో పాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్. రామా నాయక్, యోగా మాస్టర్ ఏ.మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్చంద్, గోపి రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# మేలైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట-2 రైతు సేవా కేంద్రం పరిధిలో మేలైన యాజమాన్య పద్ధతులతో అనుసంధానంతో పొలంబడి కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అయిన ఐ. కాశీ విశ్వనాథ్ రైతులకు వరి నాటుకునే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి మాట్లాడటం జరిగింది. వరి నాట్లు వేసే ముందు నారు యొక్క కొనలను త్రుంచడం వలన పంటకు హాని చేసే పురుగుల గుడ్లు నాశనం అవుతాయని తద్వారా పురుగు ఉధృతిని తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, దేశాయిపేట గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రేపల్లె కార్మిక శాఖ అధికారిగా ప్రభాకర్ నియామకం



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె కార్మిక శాఖ అధికారిగా జి ప్రభాకర్ శుక్రవారం బాధ్యత స్వీకరించారు చిలకలూరిపేట నుండి బదిలీపై రేపల్లె కార్మిక అధికారిగా ప్రభాకర్ వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ లేబర్ ఆఫీసర్ గా పనిచేసిన అధికారి సాధారణ బదిలీలో భాగంగా వేరే ప్రాంతానికి బదిలీ కావడంతో ఆస్థానంలో ప్రభాకర్ కార్మిక శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భవన నిర్మాణ కార్మికులు ఇప్పటివరకు 30 వేల మంది రేపల్లె లేబర్ కార్యాలయంలో దరఖాస్తులు పెట్టుకు ని ఐడి కార్డులు పొందారని, 110 రూపాయలు చెల్లించి కార్మిక ప్రమాద బీమా సద్వినియోగం చేసుకోవాలని, భవన నిర్మాణ కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రేపల్లె పట్టణ ప్రాంతంలో దుకాణాలు, పరి శ్రమ లు, ఇటుక బట్టిలలో 18 సం వత్స రాలలోపు వయస్సు కలి గిన బాల' బాలికలను గుమస్తాలు గా చేర్చు కోవద్దని లేబర్ యాక్ట్ ప్రకారం శిక్ష జరిమానా విధించబడతాయని కావున ఆయా షాపుల యజమానులు పరిశ్రమల యజమా నులు బాల కార్మికులను చేర్చుకోవద్దని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రతి కార్మికుడు 110 రూపాయలు చెల్లించి బీమా పొందవలసిందిగా ఆయన కోరారు.

# హమాలీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి




వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని హమాలీ వర్కర్స్ సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని హమాలీ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య అన్నారు. శుక్రవారం హమాలీల కూలీ రెట్లు పెంచాలని కోరుతూ గో డౌన్ వద్ద బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాసి పైడయ్య సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర ధరలు పెరుగుతున్నాయి కానీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై కార్మికుల కూలి రేట్లు పెరగట్లేదని అన్నారు. నిరంతరం కష్టాన్ని నమ్ముకుని ప్రభుత్వానికి సేవ చేస్తున్న హమాలిలపై ప్రభుత్వం చిన్న చూపు తగదని వెంటనే నూతన అగ్రిమెంట్ చేసి హమాలీ వర్కర్స్ కూలి రేట్లు పెంచాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎత్తుడు, దించుడూ కూలీరెట్లు పెంచి ప్రభుత్వం వెంటనే జీఓ విడుదల చేయాలని అన్నారు. నూతన ప్రభుత్వం షాపులు పెంచక పాగ తగ్గించారని, తగ్గించిన షాపులని యదావిధిగా కొనసాగించాలని, ప్రతి నెల పదవ తేదీకల్ల నెల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ కూలీలు శ్రీను, అప్పన్న, వేంకట రెడ్డి, అప్పన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాషువా జయంతి వేడుకలు



రేపల్లే మేజర్ న్యూస్: తెలుగు పద్యాన్ని తేనెలో ముంచి అందించిన అమరకవి గుర్రం జాషువా129వ జయంతోత్సవ వేడుకలు శనివారం పట్టణంలోని శ్రీ విశాఖ జూనియర్ కాలేజ్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చందోలు దేవదాస్, జూలకంటి బుజ్జిబాబు తెలిపారు. ఈ మేరకు గుర్రం జాషువా జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్యాన్ని ఆయుధముగా మలచి కుల రక్కసిని నేలను కూల్చిన కవి యోధుడు గుర్రం జాషువా అని కొనియాడారు. కావున కవులు, రచయితలు, మేధావులు మరి యు ప్రజలు విచ్చేసి ఈ సభను జయ ప్రదం చేయవలసినదిగా కోరారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తర్లుపాడు ప్రాజెక్ట్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఏర్పాటు చేసిన పోషకాహారా వారోత్సవాలకు మార్కాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుశీల విచ్చేసి కిషోర బాలికలకు పోషకాహర వలన కలిగే ప్రయోజనాలు గురించి తెలిపారు. రాగులు, సొజ్జలు, జొన్నలు, మొలకెత్తిన గింజెలు తినడం వలన పోషకాలు లభించి మంచి ఆరోగ్యం వస్తుందని, ఆకు కూరలులో పోషకాలు ఎక్కువగా ఉంటాయని అందు వల్ల వాటిని ఎక్కువగా తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరిమళ, ఆదిలక్ష్మి, మండలంలోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఎం.బి.ఎఫ్.ఎ ప్రతినిధులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావును మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి పుష్ప గుచ్చంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎ.బి.ఎం ప్రాపర్టీ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరగా మునిసిపల్ కమీషనర్ నారాయణ రావు సానుకూలంగా స్పందించినట్లు పాస్టర్ విజయ భాస్కర్ రావు తెలియజేశారు. ఎం.బి.ఎఫ్.ఎ వైస్ ప్రెసిడెంట్ యు.చిన్న కాశయ్య, ట్రెజరర్ పీటర్, సంద్రపాటి జాన్ ప్రకాష్, బూదాల ప్రేమ్ కుమార్ తదితరులు కమీషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## మండలంలో పోషణ మాసోత్సవాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో భీమవరం, కరేడు, వీరేపల్లి, చాకిచర్ల అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం సిడిపిఓ టి.అరుణ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గర్భిణీలకు సీమంతాలు నిర్వహించి గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం గురించి వివరించారు. పిల్లలకు 7వ నెల నుండి ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో వారికి అవగాహన కల్పించారు. స్థానిక ఆహార పదార్థాల ద్వారా కాంప్లి మెంటరీ ఫుడ్ వంటకాలను వండడంపై ప్రదర్శన నిర్వహించారు. అన్ని సెంటర్ల నందు పౌష్టిక మాసోత్సవాల షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ, సర్పంచ్ విజయమ్మ, సూపర్వైజర్లు కె.అంజమ్మ,ఎం నాగలక్ష్మి, ఏ.విజయలక్ష్మి, స్థానిక టిడిపి నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు మీర్జాపేట హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మీర్జాపేట గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో అండర్-14, అండర్-17స్పోర్ట్స్‌లో ప్రతిభ కనపరిచి జిల్లాస్థాయిలో ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె.ప్రవీణ్ కుమార్ తెలిపారు. కోచ్‌గా వ్యవహరించిన స్వామికుమార్, సంజీవ్‌కుమార్‌లను అభినదనలు తెలిపారు. ఎన్నికైన విద్యార్థులు ప్రదీప్ కుమార్, ఆనంద్, కాశీనారాయణ, శివశంకర్ రెడ్డి, స్నేహ శ్రీ, లక్ష్మి, లింగేశ్వరి, రవితేజ, శివ, గోపి, సాజిదా, దేవి ప్రియలను గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇలా ఊరికి పాఠశాలకు ఇంకా ఎంతో మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి ఆద్వర్యంలో గ్రామ వీధుల్లోని మురికి కాలువల్లో ఉన్న చెత్తను జెసిపి మిషన్ ద్వారా తొలగించి పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. వీధుల్లోని కాలువల్లో చెత్తను తొలగించి క్లోరినేషన్ చేపట్టారు. అలాగే గ్రామంలోని రహదారులపై నిలిచిన నీటిని తొలగించి దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్‌ను చల్లారు.

## నేడు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో అవగాహన సదస్సును ఏర్పాటుచేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అంజిరెడ్డి తెలిపారు మండలంలోని అన్ని శాఖల అధికారులు తగు సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

# దాతల సహకారం మరువలేనిది

**లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ బి జవహర్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన వంటశాలను ప్రారంభించిన సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము బాల్యంలో చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ చలువాది వెంకటేశ్వరరావు వారి తల్లిదండ్రుల వెంకయ్య వెంకటరత్నమల జ్ఞాపకార్థం నిర్మించిన వంటశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు చలువాది బద్రి నారాయణ, నూనె సుబ్రహ్మణ్యం లైన్స్ క్లబ్ ఆర్య సంఘం పెద్దలు పాల్గొన్నారు. 1962-68 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో



పాల్గొన్నారు హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ చలువాది రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు దాతలు వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు సోదరులు సుబ్బారావు నాగేశ్వరావు, శ్రీహరి, శివప్రసాద్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# ఏపీఎంగా బాబురావు బాధ్యతలు స్వీకరణ



సంతనూతలపాడు,మేజర్‌న్యూస్: మండల వెలుగు ఏపీఎంగా శుక్రవారం టి.బాబురావు బాధ్యతలు స్వీకరించారు. మద్రిపూడి మండల వెలుగు ఏపీంగా బాబురావు పని చేస్తూ సంతనూతలపాడు మండలానికి బదిలీ అయ్యారు. సంతనూతలపాడు మండల ఏపీ అమ్మగా పనిచేస్తున్న వెలుగు ఎపిఎం బి.సుధాకర్ రావు, కొనకనమిట్ల మండలానికి బదిలీ అయ్యారు. ఐదు సంవత్సరాలు పాటు సుధాకర్ రావు సంతనూతలపాడు మండల వెలుగు ఏపిఎంగా పనిచేశారు. నూతన ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన బాబురావుకు గత ఏపిఎం సుధాకర్ రావు, సీసీలు రామాంజనేయులు, శ్రీనివాసరావు, చెంచు లక్ష్మి, ఎస్.శ్రీనివాసులు, వివోఏలు మాధవి లత, పద్మ, ఎమ్మెస్ అధ్యక్షురాలు కే.రమణ, పలువురు వివోఏలు సంఘనేత అరుణ తదితరులు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల సమైక్య అభ్యున్నతికు ప్రతి ఒక్కరూ పాటుపడాలని నూతన ఏపిఎం బాబురావు తన ప్రసంగంలో కోరారు. మండలంలో సమైక్య అభ్యున్నతకు ప్రత్యేకంగా కృషి చేయనున్నట్టు ఏపీఎం బాబురావు పేర్కొన్నారు. ఇప్పటివరకు తనకు సహకరించిన వివోఏలు స్టాఫ్‌కు గత ఏపిఎం సుధాకర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# వేతనాలు పెంచాలని పంచాయతీ కార్మికులు సమ్మె



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడు పంచాయతీలో పనిచేస్తున్న 27 మంది పారిశుధ్య కార్మికులు 16 వేలు వేతనాలు పెంచాలని కోరుతూ పనులను బహిష్కరించి, పంచాయతీ ఆఫీస్ వద్ద బైటాయించి శుక్రవారం ఆందోళన చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కి, పాలకవర్గానికి వినతి పత్రం ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అప్పటి వరకు విధులకు హాజరు కామని తేల్చి చెప్పారు. పంచాయతీ కార్మికుల ఆందోళనకు సీఐటీయూ జిల్లా నాయకులు జివిబి కుమార్ మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ పెరిగిన ధరలతో, చాలీచాలని వేతనాలతో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారని,వీరి సమస్య చాలా న్యాయమైనదని, ప్రజలంతా వదిలిన మలినాలు, చెత్త చెదారంతో నిండి ఉన్న వీధులన్నీ పరిశుభ్రంగా చేస్తున్నారని, తక్షణమే వీరి సమస్య పరిష్కరించాలని కోరారు. పంచాయతీ పాలకవర్గం సమావేశమై వేతనాలను పెంచుతామని హామీ ఇవ్వ డంతో సమ్మె విరమించారు. సోమవారానికి వేతనాలు పెంపుదల కానట్లయితే నిరవధిక ఆందోళన చేయడానికి వెనకాడబోమని కార్మికులు హెచ్చరించారు. ఈ ఆందోళ నలో పంచాయతీ కార్మికులు నరసింహం, బ్రహ్మయ్య, కామాక్షమ్మ, సునీత, రేఖ, ఏసమ్మ, మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గునుపూడి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంచామృత అభిషేకం

పొదిలి, మేజర్‌న్యూస్:టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జరిగిన అపరాధానికి ప్రాయశ్చిత్తంగా స్థానిక శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులచే పంచామృత అభిషేకం జరిపించారు. తురక స్థానిక వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి సేవ నుండి ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్, విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు మేర తరాలతో స్థానిక పెద్ద బస్టాండ్ చిన్న బస్టాండ్ మీదుగా శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు జలకల సార్‌తో తరలివెళ్లి సంప్రోక్షణ, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి మహిళా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీదేవి, సోమిశెట్టి చిరంజీవి, స్వామి రాజా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండల స్టార్‌గా సిహెచ్.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సింగరాయకొండ సబ్ రిజిస్టర్‌గా పనిచేస్తూ సంతనూతలపాడు సబ్ రిజిస్టార్ కార్యాలయానికి శ్రీనివాసరావు బదిలీ అయ్యారు.



ఇక్కడ మూడు సంవత్సరాలు పాటు పనిచేసిన సబ్ రిజిస్టార్ షేక్ ఇస్మాయిల్ షరీఫ్ మార్టూరు సబ్ రిజిస్టర్‌గా బదిలీ అయ్యారు. అదేవిధంగా సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కే.భారతి ఒంగోలు రిజిస్టార్ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. పొదిలి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎం.రామకృష్ణ సంతనూతలపాడు కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## గ్రామాల అభివృద్ధి టిడిపి లక్ష్యం

**బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి రమేష్**



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని అదే లక్ష్యంతో టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు అన్నారు. టిడిపి కోటి మీకు ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సుమారు 17వేల కిలోమీటర్ల సిసి రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గడచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో గ్రామాలలో కనీసం వీధి దీపాలు వెలగలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లా ఆదేశాలతో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులకు టిడిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. కుందుర్రు గ్రామంలో గడచిన వారం రోజులుగా డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన కార్యక్రమం మొదలు పెట్టామని ప్రతి వీధిలో పూడిక తీత ప్రారంభించామని రమేష్ బాబు తెలిపారు. మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు డ్రైనేజీలో పూడిక తీత పనులు పైప్ లైన్ పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ దార సుజాత తెలిపారు.

## వెలుగు ఏపీఎంగా రాజారావు బాధ్యతలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల వెలుగు శాఖ ఏపీఎంగా పనిచేసిన బాచిన సురేంద్ర మార్టూరుకు బదిలీ అయిన నేపద్యంలో ఆయన స్థానంలో శుక్రవారం తూమాటి రాజారావు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. రాజారావు బాపట్ల జిల్లా డిఆర్‌డిఎ పరిధిలో పెన్షన్, ఇన్సూరెన్స్ విభాగంలో పని చేస్తూ బల్లికురవ ఏపీఎంగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని తెలిపారు. సంఘాలలో నగదు రికవరీపై దృష్టి సారిస్తానని రాజారావు చెప్పారు.

## సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నీరజ



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నూతన సబ్ రిజిస్టర్‌గా వీ నీరజ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్ ఒంగోలుకు బదిలీ అయ్యారు. సబ్ రిజిస్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన నీరజను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి జిల్లా కిసాన్ మోర్చా మీడియా సెల్ కన్వీనర్‌గా బండారు సురేష్



పొదిలి, మేజర్‌న్యూస్: బిజెపి జిల్లా కిసాన్ మోర్చా మీడియా కన్వీనర్‌గా ఒంగోలుకు చెందిన బండారు సురేష్ నియమితులయ్యారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ ఆదేశాల మేరకు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా మీడియా కన్వీనర్ గా బండారు సురేష్‌ను నియమించినట్లు ప్రకాశం జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ తెలిపారు.








ఒంగోలు నగరంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో 16వ ఓరల్, మాక్సిల్లోఫేషియల్ సర్జియన్స్ స్టేట్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ - ఒంగోలు, మేజర్‌న్యూస్

## పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా మాగుంట

### సిఫార్సు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

ఒంగోలు, మేజర్ న్యూస్: గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నియమితులైయ్యారు. ఈ కమిటీ చైర్మన్‌గా నియమించడం తో సిఫారసు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, సహకరించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి మాగుంట ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకంలో నాకు తోడ్పాటు అందించిన నా సహచర పార్లమెంటు సభ్యులకు, ప్రకాశం జిల్లా మంత్రులకు, శాసన సభ్యులకు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీలకు, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులకు, నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## జెడ్పీ నూతన సిఈవోగా చిరంజీవి బాధ్యతలు

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ నూతన సిఈవోగా బి.చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సా రియాను ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప అందజేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్‌లో ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న చిరంజీవి ప్రకాశం జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో నూతన జెడ్పీ సిఈవో చిరంజీవికి ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### విద్యార్థి దశ నుండే రంగంపై నైపుణ్యతను పెంపొందించుకోవాలి

### ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, నేడు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా కలుగుచున్నవని, విద్యార్థులు ఈ రంగానికి సంబంధించిన నైపుణ్యాన్ని విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఉదయం ఒంగోలు ఆంధ్ర కేసరి విద్యా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక రంగం ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ రోజు పర్యాటక దినోత్సవాన్ని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్నీదేశాలు పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో కొత్తపట్నం, పాకల బీచ్‌లు ప్రాచుర్యం పొందాయని, భైరవకొన, గుండ్ల బ్రహ్మేశ్వరం, నల్లమల తుమ్మల బయలు ముఖ్యమైన ఎకో పర్యాటక ప్రదేశాలు, గుండ్లకమ్మ, రామతీర్థ రిజర్వాయర్లు, సింగరాయకొండ, త్రిపురాంతకం, మార్కాపురం దేవాలయాలు మతపరమైన పర్యాటక ప్రదేశాలు వున్నాయని, ఈ పర్యాటక ప్రదేశాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పర్యాటక శాఖాధికారి బెన్హర్ మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించ చేలా నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రకాశం జిల్లాలో చారిత్రిక దేవాలయాలు, స్మారక చిహ్నాలు, బీచ్‌లు, రిజర్వాయర్లు, పర్యావరణ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని పర్యాటక ప్రదేశాలుగా మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, జిల్లా యూత్ కో ఆర్డినేటర్ కమల్‌సా, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ఆంధ్రకేసరి విద్యాకేంద్రం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ, పర్యాటక రంగ ప్రాధాన్యతను, అవసరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూకసాని, సత్యలను మర్యాదపూర్వకంగా కలిసిన గునుపూడి





పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఏపీ మారి టైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య లను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ, దామచర్ల సత్యలకు గునుపూడి భాస్కర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవి ష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్నిసేవలు అందించాలని గునుపూడి ఆకాంక్షించారు.

## బాలినేని, కంది రవిశంకర్‌ను కలిసిన మలగా రమేష్ బృందం





ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీలోకి చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్‌లను జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్ ఆయన అనుచరులతో కలిశారు. బాలినేనిని ఒంగోలులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. అనంతరం కంది రవి శంకర్‌ను రవి ప్రియ మాల్‌లో కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేద్దామని ఇరువురు చర్చించుకున్నారు.

## కంది రవి శంకర్‌ను కలిసిన వీరమహిళలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేనలో పార్టీలోకి చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్‌ను ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో వీర మహిళలు కలిశారు. శుక్రవారం ఒంగోలులోని రవి ప్రియమాల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేశారు. పార్టీలోకి రావడంపై కంది రవి శంకర్‌కు రియాజ్ అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని ఇరువురు చర్చించుకున్నారు.

## డ్వామా పిడీగా జీ. జోషఫ్‌కుమార్ బాధ్యతలు

### జిల్లా కలెక్టర్ అన్సారియాను కలిసి పుష్పగుచ్ఛం అందజేత





ఒంగోలు, మేజర్‌న్యూస్: డ్వామా పిడీగా జీ. జోషఫ్ కుమార్ నూతన బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్ప గుచ్ఛం అంద జేశారు. అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికార, సిబ్బంది నూతన పిడికి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేద ఖైదీలకు ప్రభుత్వ పరమైన సహాయం అందించాలి



**– జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బెయిలు వచ్చినా షూరిటీ లేక ఇబ్బంది పడుతున్న పేద ఖైదీలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా జైలులోని ఖైదీలు, వారి కేసుల స్థితిగతులు, బెయిలు, తదితర అంశాలపై సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 210 మంది ఖైదీలు ఉన్నారని, 198 మంది విచారణ ఖైదీలు ఉన్నారని ఈ కమిటీ కన్వీనర్, జిల్లా జైలు సూపరింటెండెంట్ పి. వరుణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వివిధ కేసులలో బెయిల్ మంజూరు అయినా దానికి తగిన షూరిటీ లభించక ముగ్గురు పేద ఖైదీలు జైలులోనే ఉంటున్నారని వరుణారెడ్డి చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నిజంగా వారు పేదలో కాదో విచారణ చేయాలని జిల్లా ప్రొబేషన్ అధికారిని ఆదేశించారు. నిజంగా పేదలైతే వారు బెయిల్ ద్వారా విడుదల అయ్యేలా అవసరమైన సహాయము ప్రభుత్వం తరపున అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.దీనా, జిల్లా ప్రొబేషన్ అధికారి పి.బాల ప్రభాకర్, పోలీసు శాఖ తరపున ఐ.టీ. కోర్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, జిల్లా జైలర్ వి.రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విలువలు కలిగిన జర్నలిస్టు 'కావూరి'

**సీనియర్ జర్నలిస్టు సుబ్బారావు సంస్మరణ సభలో వక్తలు**







ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నో ప్రజాసమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసిన విలువలు కలిగిన జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని పలువురు వక్తలు కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు కావూరి సుబ్బారావు నాలుగో వర్ధంతి సందర్భంగా ఒంగోలు, దిబ్బలరోడ్డులోని ఆయన నివాసం వద్ద సిపిఎం, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సంతాప సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక అవినీతి అక్రమాలను కావూరి సుబ్బారావు తన కథనాలతో వెలుగులోకి తెచ్చారని, ఈ సందర్భంలో అక్రమార్కుల నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు. నేటి పాత్రికేయులకు సుబ్బారావు ఆదర్శనీయులని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కావూరికి ఘన నివాళికావూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఒంగోలు, సంతపేటలోని శివం శరణాలయంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ నిబద్ధతగల జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని పేర్కొన్నారు. ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ 40సంవత్సరాలుగా కమ్యూనిస్టుగా ఉండి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి కావూరి అని చెప్పారు. నగర అభివద్ధికి సూచనలు సలహాలు ఇచ్చే వారని, యువజన సంఘంలో విలువలతో పనిచేసి ఎంతో మందిని చైతన్యపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా శివం శరణాలయంలోని వద్ధులకు, ఒంగోలు నగరంలో 300 మంది పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చాపల వంశీకృష్ణ సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, నగర అభివద్ధి కమిటీ నాయకులు టి.భక్తసింగ్‌రాజు, బత్తుల ముసలారెడ్డి, కొల్లా మధు, డాక్టర్ కే బాల చంద్రం. మెజీషియన్ రామన్న, దన్నారపు మస్తాన్‌రావు, ఒంగోలు మురళీ కృష్ణ, వేణు చౌదరి, కావూరి సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఐపియం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా లక్ష్మీ

**నియామకపత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఐపియం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా లక్ష్మి నియమితులైయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు నేడు గుంటూరు రీజనల్ కార్యాలయంలో మోపిదేవి లక్ష్మికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మోపిదేవి లక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నన్ను ఎన్నిక చేసిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గంతో కలిసి ఉద్యోగుల సమస్యలపై గళమెత్తుతానని, బాధ్యతలు ఎంత ముఖ్యమో హక్కులు కూడా అంతేనని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి వేమవరపు శివకుమార్, జయప్రకాష్ ,నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, ధనలక్ష్మి మరియు సీనియర్ ఎనలిస్ట్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



# 'స్వచ్ఛతాహి భారత్'లో శక్తి సదన్ మహిళలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛతాహి భారత్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితిచే నడపబడుతున్న శక్తి సదన్‌లోని మహిళల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. 19వ డివిజన్లోని దామచర్ల సక్కు బాయమ్మ పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ను శక్తి సదన్ షెల్టర్ హోమ్‌లోని మహిళలందరూ కలిసి శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంస్థ అధ్యక్షులు తేళ్లఅరుణ మాట్లాడుతూ ఈ దేశం మాకేమిచ్చింది అనే కాకుండా ఈ దేశానికి మన మేమి ఇచ్చాం అనే సందేశాన్ని కూడా పౌరులందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిరుతోటి నరసమ్మ, శక్తి సదన్ వార్డెన్ కే శాంతిలత, మలాన్, భాను, సిహెచ్ కనకదుర్గ గుంటుపల్లి శ్రీదేవి, పరుచూరి నాగేంద్రమ్మ, తదితర ఉద్యోగస్తులు కూడాఇందులో భాగస్వాములయ్యారు.

# పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో నుంచి వెళుతున్న జాతీయ రహదా రులు, ప్రతిపాదిత రైల్వే మార్గాలకు పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశిం చారు. ఈ పనులకు సంబంధించిన అధికారులతో శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నడికుడి- శ్రీకాళ హస్తి రైల్వే మార్గంతో పాటు 565, 544(డీ), 544(జీ), 216, 765, 167(బీ) జాతీయ రహదారులను సంబంధించిన పెండింగ్ భూ సేకరణ పనుల వివరాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పునరావాసము, పెండింగ్లో ఉన్న నష్టపరిహారము, కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన దిశా నిర్దేశము చేశారు. ఈ సమా వేశంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డిఓ జాన్ ఇర్విన్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, జాతీయ రహదారులు, రైల్వే శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దారులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ల కేబుల్ వైర్లు చోరీ

**- రైతుల ఆందోళన -**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంట భూముల్లో బోరుమోటార్ల కేబుల్ వైరు కత్తిరించి వరుసగా చోరీలు జరగతుండటం రైతులకు దడపుట్టిస్తూ బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా మండలంలోని కోవిలంపాడు, ఆనికాళ్ళపల్లె, శీలంవారిపల్లె, నల్లమడుగుల ప్రాంతాల్లో రైతులకు చెందిన పంటపొలాల్లో ఇటీవల తరచూ రాత్రివేళల్లో కొందరు దుండగులు బోరుమోటర్ల కేబుల్ వైరు ఇటీవల వరుసగా చోరీలకు గురవడంతో ఆప్రాంతానికి చెందిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దొంగిలించిన కేబుల్ వైరును తీసుకు వెళ్లి లోపల ఉన్న రాగితీగ తీసి అమ్ముకుంటున్నట్లు పోలీసులు ప్రత్యేకదృష్టి పెట్టి చోరీలు జరగకుండా చూడాలని అదేవిధంగా పాత ఇనుముకొనే వారిని హెచ్చరించి సమాచారం ఇచ్చేవిధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

# జిల్లాస్థాయి క్రీడాపోటీలకు విద్యార్థులు ఎంపిక



సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్:ఇటీవల మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలువురు జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం కనిగిరి మండలం కంచర్లవారిపల్లె ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడల్లో సిఎస్ పురం హైస్కూలుకు చెందిన విద్యార్థులు అండర్ 17 కబడ్డీ విభాగంలో గౌతమ్, నితిన్ అను విద్యార్థులు అండర్-17 వాలీబాల్ పోటీల్లో విష్ణు, ఏనోష్, అండర్ 14 కబడ్డీ విభాగంలో బి.కుమార్ అను విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసా బేగం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# పాపాయిపల్లిలో క్షుద్ర పూజల కలకలం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేటలో క్షుద్ర పూజల దృశ్యాలు ఇప్పుడు కలకలం సృష్టిస్తున్నాయి. పాపాయి పల్లి గ్రామంలో ఓ మహిళ ఇంటి మెట్ల వద్ద క్షుద్ర పూజలు గుర్తుతెలియని వ్యక్తులు నిర్వహించారు. రక్ష రేకు మీద మహిళ పేరు రాసి ఆమె కనిపించకుండా పోవాలని నిమ్మకాయలు కుంకుమ కలిపి ఇంటి మెట్ల వద్ద ఉంచిన వైనం. ఇప్పుడు స్థానికంగా ఈ ఘటన వైరల్‌గా మారింది.

# వెలుగు ఏపిఎంగా విజయకుమారి బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కే.విజయ్‌కుమారి నియమితుల య్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా దర్శిలో పనిచేసిన ఏపిఎంను కొత్తపట్నం మండలానికి కేటాయించారు. శుక్రవారం ఆమె బాధ్యతను చేపట్టారు.

ఇప్పటివరకు ఇక్కడ ఏపిఎంగా పనిచేసిన రజియా సుల్తానా బేగం దర్శికి బదిలీ అయ్యారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం సిబ్బంది నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు.

# తూర్పుచౌటపాలెం ఎస్సీ కాలనీలో నీటి సమస్య పరిశీలన



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తూర్పు చౌటపాలెంలో ఎస్సీ కాలనీలో గత నెల పౌర హక్కుల దినోత్సవంలో ఆ గ్రామ ఎస్సీ కాలనీవాసులు ఊరు మొత్తం మంచినీరు ఉన్న ఎస్సీ కాలనీకి మంచినీరు రాక సుమారు కిలో మీటర్ల దూరం పోయి మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గం ప్రధానకార్యదర్శి రాచపూడి మోషే, అధ్యక్షులు గర్నిపూడి ప్రేమ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దృష్టికి తీసుకోవడం జరిగింది. స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య ఆ ఎస్సీ కాలనీ సందర్శించి నీటి సమస్యను తెలుసుకొని సమస్యను జిల్లా ఉన్నతస్థాయి అధికారులకు దృష్టికి తీసుకుపోయి ఎస్టిమేషన్ వేసి వీలైనంత త్వరగా ఎస్సీ కాలనీకి మంచి నీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట లైన్‌మాన్, ఆ గ్రామ దళితులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవలో ఎన్‌సిసి విద్యార్థుల ర్యాలీ




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అశ్విని కుమార్, ఎన్సిసి ఆఫీసర్ విజయ్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి స్వచ్ఛత హి సేవ గురించి వీధుల వెంట నినాదాలు ఇస్తూ అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, 34 ఎ బెటాలియన్ ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులచే నిర్వహించి, పురవీధుల గుండా స్వచ్ఛతను పాటించండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, ప్లాస్టిక్‌ను నిషేధించండి, ఆరోగ్యాలను కాపాడుకోండి అంటూ నినాదాలు నిస్తూ, పురవీధులు వెంట ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఈఓఆర్డి ఆదాం షఫీ, మండల కోఆర్డినేటర్, స్థానిక సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని మాజీమంత్రికి జిల్లా పదవి విడ్డూరం!



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి పదవిచేపట్టి నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని డాక్టర్ మెరుగ నాగార్జునకు,పార్టీ అధిష్టానం జిల్లా పార్టీ పదవి ఇవ్వటం విడ్డూరంగా ఉందని ఆ పార్టీ నాయకుడు జడ రవీంద్ర విమర్శించారు.శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు నమస్కారములతో జడ రవీంద్ర తెలియపరచే వివరం, తాడేపల్లి వైఎస్ఆర్సిపి కార్యాలయం అధికారికంగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా మాజీమంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునను నియమించిన విషయం అందరికీ తెలిసినదే. మాజీమంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అధికారంలో ఉన్నప్పుడు ఆయన తొత్తులు ఇసుక దోపిడికి,అక్రమాలకు పాల్పడి కోట్లు దండు కున్నారే తప్ప నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో వైఎస్ఆర్సిపి పార్టీనుండి బయటికి వెళ్ళిపోతున్నానని రవీంద్ర తెలిపారు .

# లోపల సుందరం బయట చిందర వందరం






పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు గ్రామంలో నీలి బంగారయ్య ఉన్నత పాఠశాలలో వర్షం పడితే విద్యార్థులకు పాఠశాల లోపలికి వెళ్లాలి అంటే కాలు తడవనిది వెళ్లే పరిస్థితి లేదు స్థానిక పంచాయతీ వారు కానీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానీ ఎవరు ఆ నీరును బయటికి పోయే విధంగా చేయకపోవడంతో లోపల దోమల తో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. అసలుకే ఎక్కడ చూసినా వైరల్ ఫీవర్ జ్వరాలతో బాధపడుతున్న ప్రజ లు అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు నీరును బయటకు వెళ్లే విధంగా చేసి బ్లీచింగ్, దోమల మందు వేసే విధంగా పనిచేయాలని గ్రామ అభ్యుదయ కమిటీ సభ్యులు మస్తాన్ బేగ్ అధికారులను కోరారు.

# విద్యార్థులు చారిత్రాత్మిక ప్రదేశాలను సందర్శించాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించి చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ.బి.ఆర్ కళాశాల చరిత్ర శాఖా అధ్యక్షులు డాక్టర్ ఎం దాసు అన్నారు.శుక్రవారం స్థానిక ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లే నందు చరిత్ర విభాగం వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా సెమినార్ హాలు నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చరిత్ర శాఖాధ్యక్షులు డాక్టర్ ఎం దాసు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ లో వివిధ ప్రాంతాలు సందర్శించి చారిత్రిక ఆధారాలు తెలుసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. కోటేశ్వరరావు, డాక్టర్ వి. వి. రవీంద్ర, కె. బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఎన్. సి.సి.ఎన్. ఎస్.ఎస్.వారు ముందుండాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమా జ సేవలో ముందుండాలని ఏబీఆర్ కళాశాల ఎన్.సి.సి కేర్ కే బాల గురవయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్. సి.సి. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్లీన్ రేపల్లె సేవ్ రేపల్లె నినాదంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో వ్యర్థపదార్థాలను తొలగించారు.స్థానిక ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లే నందు ఎన్. సి.సి.ఎన్. ఎస్.ఎస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ అనే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులచే కళాశాల ప్రాంగణం నుండి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో విద్యార్థులు ప్లకార్డులు చేతబూని, క్లీన్ రేపల్లె సేవ్ రేపల్లె, మరియు గ్రీన్ రేపల్లె వంటి నినాదాలతో ప్రజ లను చైతన్య పరిచారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణ లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎమ్ దాసు, కామ ర్స్ అధ్యాపకులు డాక్టర్ పి మురళి, రసాయన శాస్త్ర అధ్యాపకులు బి కోటేశ్వరరావు, డాక్టర్ వి వి రవీంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం.యాగ్నిక్ ఆధ్వర్యంలో చిన్న దోర్నాల యం.పి. యూ.పి పాఠశాల నందు వైద్య శిబిరం నిర్వహించి చిరు వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేయటం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్య బోధించటం జరిగినది. పాఠశాల వెనుక భాగంలో నీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమ లార్వా వృద్ధి చెందకుండా ఫ్రై డే డ్రై కార్యక్రమంలో భాగంగా ఎబెట్ మరియు యాంటీ లార్వా చల్లటం జరిగినది. గ్రామ ప్రజలకు ఇంటి పరిసరా లలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని లేని పక్షంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నది కావున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో చింతల సి.హెచ్.ఓ, పి.మం త్రు నాయక్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యం.శ్రీనివాసులు పాఠశాల విద్యకమిటి చైర్మన్ యక్కలి సుబ్బారావు, వైద్య సిబ్బంది ఎస్తేర్ రాణి, ఏ.భరత్ భూషణ్, జే.వెంకటేశ్వర రెడ్డి, కె.వి.రాణి, నాగలక్ష్మి, వాలిబాయి, సుబ్బాయమ్మ, యం.నాగలక్ష్మి, టి.ప్రియాంకలు పాల్గొన్నారు.

# విద్యుత్తు ఈఈగా పాలగిరి శ్రీనివాసులు బాధ్యతలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి డివిజన్ విద్యుత్ ఈఈ పాలగిరి శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాసులు గతంలో దర్శి ఏడీఈగా 2019 సంవత్సరం నుండి 2021వ సంవత్సరం వరకు పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు మరింత సేవలు అందించే విధంగా చర్యలు చేపడతానని ఎక్కడైనా లోవోల్టేజ్ సమస్య ఉంటే దానిని పరిష్కారం చేస్తానని ట్రాన్స్ ఫార్మర్‌లో ఏదైనా సమస్యలో ఉన్న నూతనంగా ట్రాన్స్ఫార్మర్లు కావాలన్నా ఏర్పాటు చేస్తానని. వర్షాకాలంలో అపాయ కారంగా ఉన్న వైర్లని మా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తానని, చెట్ల దగ్గరలో ఉన్న తీగలని ఇల్లా మధ్యన, రోడ్ల పక్కన ఏదైనా సమస్యగా ఉన్న తీగలని కూడా పరిష్కారం చేస్తానని విద్యుత్ వినియోగించుకున్న రైతులకి ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని ఆయన తెలియజేశారు.

# డీ.వై.ఎఫ్.ఐ, యు.టిఎఫ్ మోడల్ టెట్ పరీక్ష



దర్శి, మేజర్‌న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకి టెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా దర్శిలో టెట్‌కి సంబంధించిన వాల్ పోస్టర్లని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 29వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకి నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో ఒంగోలు, దర్శి, పొదిలి, కనిగిరి, గిద్దలూరు, మార్కా పు రం, సింగరాయకొండ మొత్తం ఏడు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహి స్తున్నా మన్నారు. ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఈ మోడల్ పరీక్ష రాయడం వలన పరీక్ష పేపర్ విధానం అర్థమవుతుందని కాబట్టి డీఎస్సీ అభ్యర్థులు ఈ పరీక్ష రాయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఈపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యద ర్శులు డి.వెంకట రెడ్డి, టి.రాజశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెవీ పిచ్చయ్య, కెవిఫ్ బాబు, యుటిఎఫ్ మండల అధ్య క్ష కార్యదర్శులు షేక్ ఖాసిం, మీనిగా శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు కంట వెంకటరావు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాలతో వ్యాధులను దూరం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పౌష్టిక ఆహారం తో వ్యాధులు దూరమవుతాయని ఐసిడి ఎస్ ఏ సెక్టర్ సూపర్వైజర్ కె.ఆదిలక్ష్మి తెలిపారు. పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకొని ఒంగోలు అర్బన్ పరిధిలోని ఏ సెక్టార్ నందు గల ధారా వారి తోట అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికా హార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్ర పరిధిలో ని చిన్నారులకు బాలింతలకు గర్భిణీల కు పోషక ఆహార పదార్థాలు, చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ ఆదిలక్ష్మి మాట్లా డుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనత పోషకాహార లోపాన్ని నివారించుకోవచ్చు అని తెలిపారు, తద్వారా వ్యాధులకు దూరంగా ఉండ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధారావారి తోట అంగన్వాడి కార్యకర్త సృజనకుమారి, హెల్పర్ తిరుమలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నేడు పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: బుర్రా

కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు బుర్రా మధుసూదనరావు ఆదేశాల మేరకు కందుకూరు పట్టణంలోని స్కందపురి జనార్ధన స్వామిదేవాలయం నందు శనివారం ఉదయం 9:00 గంటలకు పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు అందరూ కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్వర్ణాంధ్ర ఏ2047పై విద్యార్థులకు అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర ఏ2047పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. రాష్ట్ర అభివృ ద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అభివృద్ధి కొరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే విషయాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయం 3, 4 పంచాయతీ కార్యదర్శులు కృపాచారి, బ్రహ్మాచారి, వెల్ఫేర్ అసిస్టెంట్ రమ ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి, జయసింహ, రమేష్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు దాతల సహకారం అవసరమని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అమృతలూరు లో మాజీ ఎంపీపీ గొట్టిపాటి పూర్ణకుమారి సహకారంతో శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఏర్పాటు చేసినటువంటి ఉచిత వైద్య శిబిరాన్ని షాలెం రాజు ప్రారంభించారు.స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ కొండ మిదినేశ్వర్ రెడ్డి,డాక్టర్ కమ్మెల హరీష్,డాక్టర్ కమ్మెల ప్రియాంక, రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో షాలెం రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తృత పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మాజీ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గొట్టిపాటి భాను గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు సహకరించిన వైద్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైద్యులు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరగంధం శ్రీనివాసరావు, దొడ్డపనేని సుధీర్, ఖైతేపల్లి రాంబాబు, సిలువలక రామచంద్రరావు, మండవ రత్న ప్రసాద్, ఆలపాటి రాజేష్, కొలకలూరు మధుబాబు, కుర్ర రాము, షేక్ మహబూబ్ సుభాని, ఆర్.ఎం.పి మౌలాలి,చక్ర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సమైక్యకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల వెలుగు కార్యాలయంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విభాగంలో వారి ఆధ్వర్యంలో 2 రోజుల శిక్షణ నిర్వహించడం జరిగిందని అడిషనల్ డిపి ఎం.సత్యనారాయణ శుక్రవారం మండల వెలుగు కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శిక్షణకు మండల ఏపీఎం కే విజయ కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిపిఎం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ నాలుగు చక్రాలు ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు లీడ్ ఫార్మర్స్ ఉద్దేశ్యం, అర్హతలు సంఘం, గ్రామ సంఘం, మండల సమాఖ్య సమావేశాల నిర్వాహణ, మహిళా, గ్రామ సంఘాలు మండల సమైక్యలో పకృతి వ్యవసాయ ఏజెండా, సప్త సూత్రాలు,ప్రకృతి వ్యవసాయంలో మండల సమాఖ్యల పాత్ర, అని తెలిపారు.

ఈ కార్యక్రమానికి మండలంలోని గ్రామ సంఘాల ప్రతినిధులు, వెలుగు సీసీలు , పకృతి వ్యవసాయ సిబ్బంది వికాస్ రెడ్డి , నరసింహులు, రెడ్డప్ప, ఇందిరా హాజరు కావడం జరిగింది.

## కమ్యూనిజం అజరామరం

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య




పామూరు, మేజర్‌న్యూస్: సోషలిజం అజరామరమని, పేదలు కూలీలు, శ్రామికులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని ఎర్రజెండా ఉన్నంత కాలం శ్రామిక వర్గ పోరాటాలు ఉంటాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో సిపిఐ ప్రకాశం జిల్లా వర్క్షాపును ప్రారంభించారు. సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభసభలో ఈశ్వరయ్య మాట్లాడుతూ దేవుళ్ళు, మతాలు పేరుతో లబ్ధి పొందుటకు రాజకీయ పార్టీలు చేస్తున్న ఆలోచనలు దుర్మార్గమని, పాలకులు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా కార్యదర్శి ఎం.వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు, సయ్యద్ మౌలాలి, నాసరయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సుమన్‌ను కలిసిన నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీసుస్టేషన్ యస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్.సుమన్‌ను గురువారం రాత్రి మండలంలోని ఆనికాళ్ళపల్లె, నల్లమడుగుల గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మండల టిడిపి నాయకులు డాక్టర్ షేక్ అక్బర్ ఆధ్వర్యంలో యస్ఐను కలిసి సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అదేవిధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషిచేస్తానని ఎస్ఐ సుమన్ నాయకులకు తెలిపారు.



## రిలయన్స్ ఫౌండేషన్ 'స్వచ్ఛత ఈ సేవ'



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మాచవరం గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛత మీద విద్యార్థులకు అవగాహన కల్పించడం, స్వచ్ఛత ప్రతిజ్ఞ స్వచ్ఛత మీద డ్రాయింగ్ కాంపిటేషన్, క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కాంపిటేషన్‌లోని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. స్వచ్ఛత మీద విద్యార్థులచే మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి. శివరాం ప్రసాద్, సోషల్ టీచర్ రాజకుమార్, రింగ్స్ ఫౌండేషన్ మేనేజర్ కే.యాకోబ్, ప్రోగ్రామ్ సపోర్టర్ పి.ప్రేమ్ కుమార్ అధ్యాపకుల బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవపై కళాజాత బృందం అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కోసం శుక్రవారం పురపాలకశాఖ, మెప్మా, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఎన్.జి.ఓ సంయుక్తగా కళాజాత నిర్వహించారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయాలని కళాజాత ద్వారా కళాకారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, కనిగిరి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు, శానిటరీ సెక్రెటరీలు మెప్మా సిబ్బంది, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, పురపాలక సిబ్బంది, కళాకారులు కిషోర్, రమణారెడ్డి, లోకేష్, పవన్, రాజశేఖర్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, సార్డ్ సంస్థ ఎస్.ఎమ్.సలోమి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు దసరా సెలవులల్లో ఉచిత శిక్షణా తరగతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుంచి 6 తేదీలల్లో 3 రోజులపాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని స్టెప్ సమన్వయకర్త, యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. ఉపాధ్యాయులు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులల్లో ఉన్న మానసిక ప్రవర్తన లోపాలను సరిచేసి వారిలో ఆత్మ విశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులు కావాలన్నారు. గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న శ్రీరమణారావు-సావిత్రమ్మ ధ్యాన ఆశ్రమంలో ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా ఈ శిక్షణా తరగతులకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్‌తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులకు హాజరు కావాలనుకున్న ఉపాధ్యాయులు ఈ 9912914628 నెంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు స్టెప్ వ్యవస్థాపకులు లిడాక్టర్ ప్రత్యూష సుబ్బారావులి సెల్ నెంబర్: 9030644440, ధర్మారెడ్డి సెల్ నెంబర్ 8143234555లను సంప్రదించాలని సూచించారు.

## నేడు గుఱ్ఱం జాషువా జయంతి సభను జయప్రదం చేయండి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 28వ తేదీ కందుకూరు పట్టణంలో జరిగే గుఱ్ఱం జాషువా 129వ జయంతి సభను జయప్రదం చేయాలని ఎం.ఎస్.పి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రావినూతల ముత్తు మాదిగ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరేడు గ్రామంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు రావినూతల ఐజక్ మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు కరేటి గోపాల్, మండల కో కన్వీనర్ పున్నేపల్లి శ్రీనివాసులు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ కరేడు గ్రామ అధ్యక్షుడు కరేటి ఏలియా మాదిగ, మండల నాయకులు గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూకసాని బాలాజీకి తిరుపతిరెడ్డి అభినందనలు



పామూరు, మేజర్‌న్యూస్:రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్‌గా తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజి ఎంపిక పట్ల తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ యువ నాయకులు ప్రముఖ రియల్టర్ పోతిరెడ్డి తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విజయవాడలోని ఆటో నగర్‌లో నూకసాని బాలాజిని పోతిరెడ్డి తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక సహకారం అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న సమీప అటవీప్రాంతంలోని మైలుచర్ల గ్రామానికి చెందిన పలువురు పిల్లలకు గ్రామంలో విద్యావసతి సౌకర్యం లేకపోవడంతో పిల్లలకు అన్నివిధాలా చేయూతనిచ్చి విద్యాబ్యాసం అందించాలని చెన్నపునాయునిపల్లె పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలను తీసుకువచ్చు నిమిత్తం నెల ఆటో ఖర్చు పదకొండు వేలరూపాయల చెక్కును ఆటోడ్రైవరుకు అందజేశారు. ఈ సందర్భంగా మారుమూల ప్రాంతంలో పిల్లలకు విద్యను అందించాలని రవాణా ఖర్చులకు ఉపాధ్యాయులు చేయూతనివ్వడం అభినందనీయమని అంబవరం ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు అన్నారు. అదేవిధంగా ఉన్నతాధికారులు మైలుచర్లలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలువురు అన్నారు. ఆటో ఖర్చులు నిమిత్తం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు చాంద్ బాషా, షరీఫ్‌అహ్మద్, లక్ష్మి, సిద్దయ్య, మధుబాబు, దుర్గాప్రసాద్, నాగమల్లీశ్వరి, మాధవి ఆర్థిక సహకారం అందించారు.